జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 17 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7


## విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలి..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:** విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ మీ పటేల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవం పోటీలను కలెక్టర్ ప్రారంభించిన అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు, చిననాటి నుండి తనకు కూడా కళల పట్ల ఆసక్తి ఉండేదని, చిన్నతనంలో సంగీత ఉపాధ్యాయురాలు అంటే తనకు ఎంతో ఇష్టమని, కానీ వాటిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేక పోయానని, కానీ నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటేనే భవిష్యత్తు ఆకర్షణీయంగా ఉంటుందన్నారు, పిల్లలందరూ తమకు

మిగతా 2 లో...





# మాతృభాష మాధుర్యంకై...!

**తెలుగు భాషపై పట్టుకై**

- సంస్కృతి పరిరక్షణకు
- పలు అంశాల్లో పోటీలు
- గిరి బిడ్డల్లో వికాసం
- ఐటీడీఏ పీవో స్పెషల్ విజన్

**భద్రాచలం ,సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:** మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది. అందులో తెలుగు భాష తీయదనం తెలియనిది కాదు. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ తెలుగు భాష పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు. గిరిజన విద్యాలయాల్లో తెలుగు భాష గొప్పతనాన్ని మరింత ఇనుమడింప చేసేలా బాల బాలికలను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా రకరకాల పోటీలు నిర్వహిస్తున్నారు

2 లో...







## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

- ....కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును కోరిన మంత్రి తుమ్మల
- .... భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజుబులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

- పేలుడు పదార్థాలు,ఆయుధాలు, సాహిత్యం స్వాధీనం




**చర్ల, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బిజాపూర్ జిల్లాలోని మంగళవారం పమేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ ఓ బి కౌర్గుట్ట ప్రాంత అడవులలో కోబ్రా 208 బెటాలియన్ నిర్వహించిన ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు లాజిస్టిక్స్ సామాగ్రి డంప్ ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. సామాగ్రిని కాంచల్

మిగతా 2 లో...

## డ్రైనేజీ ను ఆక్రమించి..
# దర్జాగా హోటల్ వ్యాపారం

- డ్రైనేజీ, వాహన దారులకు ఇక్కట్లు.
- పోలీసు ,పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవాలి.

**ఆ హోటల్ నిర్వాహకుడి ఇష్టారాజ్యం... ఆడిందే ఆట పాడిందే పాటలా ఉంది. తనకు అడ్డు ఎవరూ లేరన్నట్టుగా డ్రైనేజీ ని ఆక్రమించుకుని హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఆయన వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగా సాగుతున్న... వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. ఇవన్నీ నాకేమీ పట్టదు అన్నట్లుగా హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ డ్రైనేజీ ఆక్రమించి హోటల్ వ్యవహారం నిర్వహిస్తున్న అక్రమార్కుని పై ప్రజా జ్యోతి కథనం...**

● పినపాక, ప్రజాజ్యోతి



2 లో..

## విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలి..





(మొదటి పేజీ తరువాయి...)

నచ్చిన రంగాన్ని ఎంచుకోవడానికి దారి చూపించే ఒక మార్గమే ఇటువంటి పోటీలను పిల్లలకు దోహదపడతాయన్నారు, జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొని తీపి జ్ఞాపకాలను తమతో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ పోటీలలో సుమారు రెండు వందల మంది పిల్లలు 12 రకాలైన కళారూపాలను రెండు రోజులపాటు ప్రదర్శించనున్నారని, అందులో భాగంగా మొదటి రోజు శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, థియేటర్ ఆర్ట్, విజువల్ ఆర్ట్స్ 2D, 3D అంశాలలో పోటీలు నిర్వహించనున్నామని, రెండవ రోజు గాత్ర సంగీతం, వాద్య సంగీతం, కథలు చెప్పటం అంశాలలో పోటీలను నిర్వహించనున్నామని ,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్ తెలిపారు ,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, వివిధ పాఠశాల నుండి వచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మొదటి రోజు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామ అడవులలోని గుంటలు చెట్ల పొదల్లో మావోయిస్టులు దాచిపెట్టారు. ఈ సామాగ్రిని మావోయిస్టు లు ఒక పెద్ద కుట్రను అమలు చేయడానికి సేకరించటంతో దీనిని భద్రతా దళాలు సకాలంలో విఫలం చేశాయి. స్వాధీనం చేసుకున్న సామాగ్రిలో బి జి ఎల్ లాంచర్, మజిల్ లోడింగ్ గన్, బి జి ఎల్ సెల్, బారెల్ పైపు బ్యాటరీలు, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, డైరెక్షనల్ మైన్స్ , బ్యాక్ ప్యాక్, బి జి ఎల్ పౌచ్ , మావోయిస్ట్ యూనిఫాంలు, కెరిపు నమూనా పోరాట దుస్తులు, బెల్టులు, బెడ్ షీట్లు,మావోయిస్ట్ సాహిత్యం, పటాకులు ,రేషన్ సామగ్రిని భద్రతా దళాల అప్రమత్తత సత్వర చర్యల కారణంగా మావోయిస్టుల కుట్రను భద్రతా దళాలు భగ్నం చేసాయి ఈ డంప్ రికవరీతో ఈ ప్రాంతంలో పెద్ద ప్రమాదం తప్పింది అని అధికారులు అభిప్రాయపడ్డారు.

## బైకును ఢీ కొట్టిన టిప్పర్

- ఒకరికి తీవ్ర గాయాలు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** రుద్రంపూర్ నుండి కొత్తగూడెం వెళ్తున్న టిప్పర్ ముందు వెళ్తున్న బైకును అతి వేగంగా ఢీ కొట్టిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. హనుమాన్ బస్తికి చెందిన వేణుగోపాల్ , ద్విచక్రవాహనం పై వెళ్తుండగా టిప్పర్ (TG28 T 4125) 3ఇంక్లైన్ దగ్గర వెనుకనుండి ఢీకొట్టగా వేణుగోపాలు తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న టూ టౌన్ పోలీసులు అతనిని 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు.

# మాతృభాష మాధుర్యంకై...!



**భద్రాచలం ,సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి :** మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది. అందులో తెలుగు భాష తీయదనం తెలియనిది కాదు. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ తెలుగు భాష పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు. గిరిజన విద్యాలయాల్లో తెలుగు భాష గొప్పతనాన్ని మరింత ఇనుమడింప చేసేలా బాల బాలికలను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా రకరకాల పోటీలు నిర్వహిస్తున్నారు

### తెలుగు భాష దినోత్సవం సందర్భంగా...

తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగులో కవితలు, శీర్షికలు, పద్యాలు, ఒక నిమిషం పాటు తెలుగులో మాట్లాడటం, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగుతనం ఉట్టిపడేలా సాగిన ఈ సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు రక్తి కట్టించాయి. అద్వితీయమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపచేసేలా చేశాయి.ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులను అందజేశారు.

### భాష పటుత్వం కోసం...

ఐటీడీఏ చరిత్రలోనే తెలుగు భాషా పటుత్వం కోసం జరిగిన ప్రయత్నంగా ఐటీడీఏ పీవో రాహుల్ చర్యను అభివర్ణించవచ్చు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన రాగా, తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషిసల్పిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ గారిని పలువురు అభినందించారు.

### పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు:రాహుల్, ఐటీడీఏ పీవో ....

తెలుగు భాష పై పట్టు కోసం వివిధ రకాల పోటీలు నిర్వహించటం జరుగుతుందని తద్వారా పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందని, మాతృభాషపై మరింత విజ్ఞానం కలుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు దేశభాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యం అని వ్యాఖ్యానించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో నిర్వహించిన వివిధ పోటీల నిర్వహణ సందర్భంగా జరిపిన సభలో పిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు వివిధ అంశాల్లో పిల్లల ప్రదర్శనలు ద్వారా సాంప్రదాయాలు, కలలు ఎంత గొప్పవో కళ్ళకు కట్టినట్లు తేటతెల్లమైందన్నారు.భాషలో భావం ఉంటుందని, భాష పై పటుత్వం కోల్పోతున్న నేటి రోజుల్లో పిల్లలకు ఇటువంటి పోటీల నిర్వహణ ద్వారా తెలుగు భాషను కాపాడిన వాళ్ళం అవుతామని పిఓ పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు నిర్వహిస్తే పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు తెలుగు భాష తియ్యనిది అని, దానిని స్పష్టంగా ఉచ్చరించినప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం బయటపడుతుందని వెల్లడించారు. వివిధ అంశాల్లో గెలుపొందిన బాలభారతులకు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి 1500, రెండవ బహుమతి1000, మూడవ బహుమతి 500, వ్యాసరచన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500, ఒక్క నిమిషం ప్రసంగంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 750, మూడవ బహుమతి 250, కవితలు పద్యాలు ఉపన్యాసాలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500, డ్రామా మరియు నాటికలలో మొదటి బహుమతి 3000, రెండవ బహుమతి 2000 నగదు పురస్కారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఐటిడిఏ యూనిట్ అధికారులు, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏ సీఎంవోలు రమేష్ ,రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ను ఆక్రమించి దర్జాగా హోటల్ వ్యాపారం



**పినపాక, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** ఆ హోటల్ నిర్వాహకుడి ఇష్టారాజ్యం... ఆడిందే ఆట పాడిందే పాటలా ఉంది. తనకు అడ్డు ఎవరూ లేరన్నట్టుగా డ్రైనేజీ ని ఆక్రమించుకుని హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఆయన వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగా సాగుతున్న...వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. ఇవన్నీ నాకేమీ పట్టదు అన్నట్లుగా హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ డ్రైనేజీ ఆక్రమించి హోటల్ వ్యవహారం నిర్వహిస్తున్న అక్రమార్కుని పై ప్రజా జ్యోతి కథనం...

పినపాక మండలం... ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఓ హోటల్ నిర్వాకుడు ప్రభుత్వ డ్రైనేజీని అక్రమంగా ఆక్రమించి గత కొన్ని సంవత్సరాలుగా హోటల్ నిర్వహిస్తున్నాడు. పంచాయతీ సిబ్బందికి డ్రైనేజీ శుభ్రం చేయడం ఇబ్బందిగా మారింది. దీనితో అక్కడ దుర్వాసన రావడం జరుగుతుందని పలువురు కస్టమర్లు వాపోయారు. అలాగే హోటల్ ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. అలాగే ఎక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇంతా జరుగుతున్న పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి అక్రమంగా డ్రైనేజీ ఆక్రమించిన హోటల్ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఎంపీఓ వెంకటేశ్వరరావు వివరణ

డ్రైనేజీ ఆక్రమణ విషయమై ఎంపీఓ వెంకటేశ్వరరావును ప్రజాజ్యోతి వివరణ కోరింది. డ్రైనేజీ ఆక్రమణ పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి



(మొదటి పేజీ తరువాయి...)

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాం-మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని , జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచిందన్నారు, దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేయడం జరిగిందని,.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడును మంత్రి తుమ్మల కోరారు . గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డెన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల, ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. కలిసి బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు,

# గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీవెజ్ వర్కర్స్ సమ్మెకు బిఆర్ఎస్ సంఘీభావం



**దమ్మపేట, సెప్టెంబర్ 16,ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట నియోజకవర్గంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవెజ్ వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ సంఘీభావం ప్రకటించింది.కార్మికులను పర్మినెంట్ చేయాలని, కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని, కొత్త మెనూ కారణంగా పెరిగిన పనిభారానికి తగ్గట్టుగా సిబ్బందిని పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ్మెలలో భాగంగా పార్కలగండి, అంకంపాలెం, పెద్దగొల్లగూడెం, చీపురుగూడెం గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలల వద్దకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దొడ్డా రమేష్ సహా పలువురు నాయకులతో కలిసి వెళ్లి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుండా "మీ స్థానంలో వేరేవారిని పెట్టిస్తాం" అని అధికారుల తీరును తప్పుపట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే డైలీవెజ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, రావుల శ్రీను, జలగం వాసు, సోడెం గంగరాజు, రెడ్డిమల్ల నాగయ్య, మొగిలి కృష్ణ, వెంపటి భరత్, మల్లేష్, కాక శంకర్ ప్రసాద్, నరేంద్ర, రంగ, వెంకటేశ్వరరావు, బీమా రాజు, సూరి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ కోర్స శ్రీను, మాజీ సర్పంచ్ కోర్స వెంకటేశ్వరరావు, పూనేం గోపాలరావు, మొడియం సమ్మె, వాడపల్లి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

- తుదిదశకు చేరుకున్న అంతర్గత రోడ్ల నిర్మాణం
- రూ. 50లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నాం
- రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.62.5లక్షల నిధులు మంజూరు
- శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తిచేసి శ్రీనగర్ గ్రామపంచాయతీని సుందరంగా తీర్చిదిద్దితామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో రూ.14.5ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తయిన రోడ్లు, డ్రైన్లను కూనంనేని ప్రారంభించారు, అనంతరం రూ.48లక్షల ఎస్సిపి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి, రూ.50లక్షలతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజురైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, ప్రధాన రహదారుల నిర్మాణాలు పూర్తి చేశామని, పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శ్రీనగర్ గ్రామపంచాయతీపై ప్రత్యేక ద్రుష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అంతర్గత రోడ్ల సమస్యను ముందస్తుగానే గుర్తించి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం విషయంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, పండుగవేళ మహిళల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఘాట్ నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి నిధులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దీటి లక్ష్మీపతి, లగడపాటి రమేష్, తూము చౌదరి, వీరబాబు, కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలలు, హాస్టల్స్ వర్కర్లకు పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలి

- జి. ఓ 64 అమలు నిలిపివేయాలి.
- ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ డిమాండ్ చేశారు.




**టేకులపల్లి, సెప్టెంబర్16,ప్రజాజ్యోతి:** కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయడంతో పాటు జీఓ 64 అమలును నిలిపివేసి పాత పద్ధతిలోనే, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, అలాగే పెండింగ్ వేతనాలు చెల్లించాలని 5వరోజు రిలే దీక్షకు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ లు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలుకు పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో 2021జూన్ 15వ తేదిన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు జారీ చేశారు. దాని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయని, కావున జీఓ 64 అమలును నిలిపి వేయాలని ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో ఇచ్చిన జీఓ నెంబర్ 64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం వల్ల గిరిజన కార్మిక వేతనాలకు నెలకు రూ.4 వేల నుండి రూ.15 వేల వరకు తగ్గుతున్నాయన్నారు. ఈ పద్ధతి సరి కాదు, ఔట్సోర్సింగ్ విదానం రద్దు,పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రేజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి.గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి.కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి.పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలి. మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలి. విధ్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం మరియు ఐడి కార్డులు,12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి,వేసవి సెలవెలకు కూడా) చెల్లించాలి,10 లక్షల ప్రమాద భీమా కల్పించాలి. రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ 5 లక్షలు ఇవ్వాలని,మట్టి ఖర్చులకు రూ 50 వేలు , వేతనంతోకూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని వారు కోరారు. వెంటనే ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ, మెంతెన కొండలరావు, కార్మికులు నాగులు, వెంకట్రాం, ఎర్రమ్మ, ధనలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# నేడే సామాజిక తనిఖీ ప్రజావేదిక : ఎంపీడీవో సునీల్ కుమార్



**పినపాక,సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక రేపు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈజీఎస్ సిబ్బంది పూర్తి సమాచారంతో ఈ ప్రజా వేదికకు హాజరుకావాలని తెలిపారు. 16వ విడత సామాజిక తనిఖీ 01/04/2024 నుండి 31/03/2025 వరకు మండలంలోని నిర్వహించిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక దానికి బృందాల తుది నివేదిక సమాచారం ఇక్కడ తెలియజేస్తామని తెలిపారు.

# మైనార్టీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కూనంనేని



**కొత్తగూడెం,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమంకోసం ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలనీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో 120 మంది లబ్దిదారులకు మంజూరైన కుట్టు మిషన్లను మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు వంటింటికే పారిరిమితం కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని, ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ప్రభుత్వాలు తరచూ హామీలు ఇచ్చినా, మైనార్టీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. మైనార్టీ పేదల కష్టాలు తగ్గించేలా చిన్న స్థాయి ఉపాధి సాధనాలు, ఆర్థిక ప్రోత్సాహం అందితేనే నిజమైన శక్తివంతమైన సమాజం నిర్మించవచ్చని తెలిపారు. మైనార్టీ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్న ఈ కుట్టు మిషన్లు స్వయం ఉపాధికి పునాది వేస్తాయని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మహిళలను, నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు, ఉపాధి పరికరాలు అందించేకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, తహసీల్దార్ పుల్లయ్య, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా నాయి బ్రాహ్మణ దినోత్సవం



**చర్ల, సెప్టెంబర్ 16:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం నాయి బ్రాహ్మణ దినోత్సవం సందర్భంగా వారి కుల దైవం ఐన ధన్వంతరి స్వామి ఆశీస్సులతో చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జండాను ఎగురవేసారు.ఈ సందర్భగా నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు క్రీ. శే.ఉద్దవోలు త్రినాధం అబ్బాయి ఉద్దవోలు రామ్మోహన్ వాజేడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో గత పదిహేను సంవత్సరాలనుండి ఉద్యోగం చేస్తున్నారు. వారి సేవలకు మెచ్చి డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ వారు ఉత్తమ ఉపాధ్యాయ ఉద్యోగి అవార్డు ఇచ్చారు. ఈ డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ అవార్డును తెలంగాణ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఐ ఏ ఎస్ చేతులు మీదుగా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, మండల నాయకులు మహిళా నాయకులు రామ్మోహన్ ని షాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమం లో మండల నాయి బ్రాహ్మణుల పాల్గొన్నారు.

## ఘనంగా శిరిడీ సాయిబాబా ఆలయంలో ఉట్ల పండుగ



భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి: భద్రాచలం పట్టణంలోని శిరిడీ సాయిబాబా ఆలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం ఉట్ల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు, అర్చనలు, సాయిబాబా అభిషేకాలు, హారతులు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శనం చేసుకున్నారు. భజన బృందాల కీర్తనలు ఆలయ వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చాయి. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది జరుగుతున్న ఉట్ల పండుగ సాయిబాబా కృపతో మరింత వైభవంగా కొనసాగుతుందని తెలిపారు. భక్తిరసపూరిత వాతావరణం మధ్య సాయిబాబా ఉట్ల పండుగ విజయవంతంగా ముగిసింది.

## హత్య కేసులో నిందితుడికి 10సం.ల జైలు శిక్ష

- తీర్పు వెల్లడించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి
- అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ):కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో 24.10.2022 తేదీన రాత్రి 7.50 గంటలకు బడికల సందీప్ @ బాబీ అనే వ్యక్తిపై పల్లం సాయికుమార్@ జగడం సాయి కుమార్ (21) తండ్రి పేరు.బాబురావు.గాజుల రాజాం బస్తీ, నివాసి కొత్తగూడెం అను రౌడీషీటర్ ఉద్దేశపూర్వకంగా దాడి చేసి హత్య చేసిన ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి కోర్టు వారికి తగిన ఆధారాలను సమర్పించడం జరిగింది.అప్పుడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న ఇన్స్పెక్టర్ అబ్బయ్య విచారణ అధికారిగా వ్యవహరించిగా,అనంతరం ప్రస్తుత కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ కేసు విచారణను ముందుకు సాగించారు.ఈ కేసులో వాదోపవాదాలు విన్న తర్వాత ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నిందితుడు పల్లం సాయికుమార్ కు 10సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000/-రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పును వెల్లడించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన పోలీస్ అధికారులు అబ్బయ్య,శివప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి, కోర్టు లైజైనింగ్ అధికారి వీరబాబు, కోర్ట కానిస్టేబుల్ హేమీలాల్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం . .

- ఆర్థిక సాయం అందించినకాంగ్రెస్ నాయకుడు.



జూలూరుపాడుసెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) జూలూరుపాడు గ్రామానికి చెందిన,గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్,కంచి పోగు వెంకటి ,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, మండల కాంగ్రెస్ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, దశదిన కర్మకు ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గోలి సిల్వరాజు ,మంద నరసింహారావు, మంద సురేష్, నరపోగు చిన్న నరసింహారావు, మందా రమేష్, మచ్చ లాజర్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి: కూనంనేని

- 615 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ
- నియోజవర్గ ప్రజలందరికీ సమన్యాయం





కొత్తగూడెం, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రంమలో కూనంనేని మాట్లాడుతూ.. పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపామని, ఇప్పుడు మీ అందరి అభిమానంతో ఈ నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా ఎంపికయ్యాయని, ఈ ప్రాంత సమస్యల కోసం, ప్రజల ప్రయోజనాలు, మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని, అసెంబ్లీలోసైతం ప్రజా సమస్యలను పెద్ద ఎత్తున లేవనెత్తి ప్రాంతాలకు అతీతంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ ఆభివృద్ధికి ప్రభుత్వంతో పలుమార్లు చర్చించి వీలైనన్ని నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అందర్శంగా నిలపాలనే తపనతో పలు రకాల గ్రాంట్లు ద్వారా నిధులు రాబట్టి మౌళిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తున్నామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికీ వథకాలు అందుదాయని, రాబోయేరోజుల్లో ప్రతీ ఒక్కరికీ మేవు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, మున్నుందు విడతల వారీగా మిగిలిన వారికి కూడా అందిస్తామన్నారు . ఎలాంటి రాగద్వేషాలు లేవని, రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించిన తర్వాతే పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజాప్రతినిధిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, నేను మీ ఇంట్లో ఒకనిగా ఉన్నానని, మీకు కష్టం వస్తే, ఆ కష్టం నాకు కూడా వచ్చినట్లే అని తెలిపారు. ఇక్కడికి వచ్చిన తల్లులంతా మీ పిల్లలను బాగా చదివించాలని, కష్టపడి పిల్లలకు చదువులు చెప్పిస్తే భవిష్యత్లో వారు ఉన్న స్థానాలకు చేరుకుంటారని, చదువే మీరు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద అని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులు, పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 24 వార్డులకు చెందిన 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, ఆర్డిఓ మధు, కొత్తగూడెం తహశిల్దార్లు పుల్లయ్య, డిఎస్పి రెహమాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి ప్రధాన రహదారి దయనీయ పరిస్థితి

- వర్షం పడితే రహదారి కంటే చెరువు అని పించే పరిస్థితి



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి రోజు రోజుకూ దయనీయ స్థితికి చేరుతోంది. రహదారికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం పడిన ప్రతిసారీ నీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. నిల్వ నీరు ఇరువైపులా పొంగి రహదారి పక్కల మట్టిని కరగదీస్తూ గుంతలు, గుంటలు ఏర్పడేలా చేస్తోంది. దీని వలన వాహనదారులు, పాదచారులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంటలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవలే పలువురు బైక్ ప్రయాణికులు ఈ గుంటల్లో పడిపోయి గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాత్కాలికంగా స్థానికులు గుంటల్లో కర్రలు, సంచులు పెట్టి ప్రమాద సూచనలు చూపిస్తున్నారు కానీ ఇది సరిపడడం లేదు. సమస్యపై ప్రజలు పలుమార్లు అధికారులను సంప్రదించినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం రాలేదు.

**గ్రామ ప్రజల డిమాండ్ ఏమిటంటే**

★ వెంటనే రోడ్డు పక్కన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

★ పాడైన రోడ్డు భాగాలను పునర్నిర్మించాలి.

★ గుంటలు పూడ్చి రహదారి బాగు చేయాలి.

వర్షాకాలం పూర్తిగా రాకముందే ఈ సమస్యపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.లేకపోతే భవిష్యత్తులో ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అమరవీరులకు ఘన నివాళులు

- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి.



చర్ల, సెప్టెంబర్ 16:(ప్రజాజ్యోతి ): చర్ల మండలంలో మంగళవారం సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములు రజాకార్లు కలిసి ప్రజల శ్రమను దోచుకుంటున్న తీరును కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభ తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు ప్రజలను కట్టుబానిసలుగా చేసుకుని హింసిస్తున్న భూస్వాముల పై తిరుగుబాటు చేసి బాంచన్ దొర అన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల చేత బందూకులు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఆయన అన్నారు.పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఉద్యమం అని తెలిపారు నాలుగు వేల ఐదు వందల మంది ఈ పోరాటంలోఅమరులయ్యారని వారికి విప్లవ జోహార్లు అర్పించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి,రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ భూస్వాముల సంఖ్య పెరుగుతోందని సాగు చేయని వారికి భూములెందుకని ప్రశ్నించారు తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల స్ఫూర్తితో భూమి పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు షారోని, వరలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు మావోయిస్టులు అరెస్ట్

**ఆయుధాలు స్వాధీనం**

**పేలుడు పదార్థాలు ఎలక్ట్రిక్ వైర్లు, కరపత్రాలు స్వాధీనం**



**చర్ల , సెప్టెంబర్ 16:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లా పుల్బాగ్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు సంస్థలో చురుకుగా ఉన్న నలుగురు నక్సలైట్లను టిఫిన్ బాంబులు పేలుడు పదార్థాలతో అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన నక్సలైట్లు పుల్బాగ్గి పోలీస్ స్టేషన్ క్యాంప్ ముల్లర్ ప్రాంతంలోని భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో ఐ ఈ డి ని అమర్చడానికి ప్రణాళికను సిద్ధం చేయడానికి వచ్చారు అని తెలిపారు . సుక్మా జిల్లాలో సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో నక్సల్ నిర్మూలన ప్రచారం జరుగుతోంది ఈ సందర్భగా సోమవారం ఒక ఇన్ఫార్మర్ ఇచ్చిన సమాచారం మేరకు డి ఆర్ జి పోలీస్ స్టేషన్ పుల్బాగ్గి నుండి జిల్లా దళం క్యాంప్ ముల్లర్ నుండి ఛత్తీస్ గఢ్ పోలీసుల సంయుక్త బృందం ముల్లర్ పరిసర ప్రాంతాల వైపు నక్సల్ గస్తీ శోధన కోసం బయలుదేరింది.ఈ సమయంలో, ముల్లర్ గ్రామం యొక్క అటవీ–కొండ మార్గం సమీపంలో పేలుడు పదార్థాలతో ఉన్న నలుగురు నక్సలైట్లు పట్టుబడ్డారు. అరెస్టు చేసిన నక్సలైట్లను విచారించినప్పుడు వారు వారి పేర్లను ముచకి దేవ గోగుండ పంచాయతీ మిలీషియా లేదా సభ్యుడు , ముచాకి హిద్మా గోగుండ పంచాయతీ డికెఎంఎస్ సభ్యుడు, మద్వి కోసా గోగుండ పంచాయతీ డికెఎంఎస్ సభ్యుడు, సోడి సుక్కా గోగుండ పంచాయతీ డికెఎంఎస్ సభ్యుడు అని నిషేధిత సంస్థలో పైన పేర్కొన్న పోస్టులలో పనిచేస్తున్నట్లు నివేదించబడింది. వీరి వద్దనుండి సుమారు ఎనిమిది కిలోల బరువున్న ఒక టిఫిన్ బాంబు, నాలుగు డిటోనేటర్లు, మూడు మీటర్ల కార్డెక్స్ వైర్, నాలుగు జెలటిన్ రాడ్ ముక్కలు, పదిహేను మీటర్ల ఎలక్ట్రిక్, నాలుగు పెన్సిల్ సెల్ ముక్కలు , ఐదు నక్సల్ కరపత్రాన్ని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల నిల్వకు సంబంధించిన విచారణలో భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో అవకాశం దొరికినప్పుడు వాటిని అమర్చడానికి నక్సలైట్లు వాటిని ఉంచుకున్నారని వెల్లడైంది. పై చర్య చట్టవిరుద్ధమని తేలడంతో పోలీస్ స్టేషన్ పుల్బాఘిలో పట్టుబడిన నక్సలైట్లపై క్రైమ్ నంబర్ 06/2025 సెక్షన్ 4, 5 పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకున్న తర్వాత వారిని అరెస్టు చేసి మంగళవారం గౌరవనీయ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు జ్యుడీషియల్ రిమాండ్ పొందిన తర్వాత జైలుకు పంపారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఈ నెల 14వ తేదీన జరిగిన లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ ఘనవిజయం సాధించిందని, జిల్లాలోని నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన బంజారా బిడ్డలతో పాటు గిరిజన సంఘాలు, ఉద్యోగి, విద్యార్థి నాయకులు ఈ ర్యాలీని విజయవంతం చేశారని భద్రాద్రి కొత్తగూడెం గిరిజన సంఘాల జేఏసీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. అనంతరం బస్టాండ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు స్వలాభం కోసం కోయ, లంబాడి మధ్య విభజనాత్మక వ్యాఖ్యలు చేయడం గిరిజన సమాజం సహించదని స్పష్టం చేశారు. పోడు భూముల ఉద్యమంలో అమాయక గిరిజనులపై దాడులు జరిగినప్పుడు, జిఒ నెం.3 రద్దు, పెసా చట్టం, 1/70 భూబదలాయింపు చట్టం ఉల్లంఘనలపై ఎన్నడూ ప్రశ్నించని ప్రజా ప్రతినిధులు ఇప్పుడు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడటం సమాజంలో వైరాన్ని సృష్టించడమేనని ఆయన విమర్శించారు. గిరిజన తెగల మధ్య విభేదాలు రేపే ప్రయత్నాలు చేస్తే ఎవరినీ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివలాల్, జివిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయక్, టిటివిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతులు నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం దుర్గాప్రసాద్ నాయక్, జేఏసీ నాయకులు హరియ నాయక్, లావుడియా సత్యనారాయణ, పూర్ణ నాయక్, శివ నాయక్, రాంబాబు, జానకిరామ్, వెంకటేష్ నాగరాజు, భూక్యా బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి బహిరంగ సభను జయప్రదం చేయండి

- **లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి**
- **చర్ల ఆదివాసి సంఘాల జేఏసీ**

**చర్ల, సెప్టెంబర్ 16:(ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో తాటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ ఈనెల 28 వ తారీఖున భద్రాచలంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఆదివాసి గూడాల నుంచి గ్రామాల నుంచి ఆదివాసి యువత ఆదివాసి ప్రజానికం ఆదివాసి హక్కుల రిజర్వేషన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని బహిరంగ సభలొ ప్రతి ఒక్క ఆదివాసి పాల్గొనాలని ఆదివాసి జాతి ఐక్యతను చూపాలని అన్నారు . భారత రాజ్యాంగం 5వ షెడ్యూలు గోండు వాన భూభాగంలొ రిజర్వేషన్లు ఆదిమ తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు మాత్రమే దక్కాలని 1976లో డిఎన్టిగా విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లలొ చలామణి అవుతూ ఈరోజు ఎస్టీ రిజర్వేషన్ల అవకాశాన్ని మొత్తం రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రిజర్వేషన్ లను కొల్లగొడుతూ ఆదిమ జాతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు . లంబాడి,సుగాలి, బంజారా సామాజిక వర్గ ప్రజలు ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆదివాసీ జేఏసీగా మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ నాయకపోడు ఆర్గనైజేషన్ సెక్రటరీ పున్నం రామకృష్ణ మాట్లాడుతూ 1976లో ఎమర్జెన్సీ కాలంలో ఏటువంటి కమిషన్ లేకుండా రాష్ట్రపతి ఆర్డినెన్స్ లేకుండా దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేర్చారని అన్నారు .ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ దొర మాట్లాడుతూ లంబాడీలు వివిధ రాష్ట్రాల్లో ఓసి, బిసి, ఎస్సి గా చలామణి అవుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో డినోటిఫై ట్రైబ్ గా చలామణి అవుతూ ఎస్టీ రిజర్వేషన్లు మొత్తము ఒక సామాజిక వర్గమే లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు .రిజర్వేషన్ల ఉద్యమంలో ఆదిమ వాసి యువత ముందు వరుసలో ఉండి హక్కులు రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాచలంలో సెప్టెంబర్ 28 న జరిగే ఆదివాసి భారీ బహిరంగ సభకు ఆదివాసి తుడుం దెబ్బ, నాయకపోడు, గోండ్ వాన సంక్షేమ పరిషత్ వివిధ ఆదివాసి సంఘాలు, ఆదివాసి ఉద్యమ నాయకులు,సంఘాల బాధ్యులు పాల్గొని బహిరంగ సభలో చర్ల మండల కేంద్రంగా 26 పంచాయతీ ఆదివాసి ప్రజానీకాన్ని చైతన్యపరిచి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి జాతి ఐక్యతను చాటి చూపాలని చర్ల మండల జేఏసీగా కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, జేఏసీ వైస్ చైర్మన్ వాసం ముసలయ్య దొర,జి ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఆదివాసుల జర్నలిస్టుల ఫోరం కనితి భాను ప్రకాష్, ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక ఇర్పరాజు, ఆదివాసి అడ్వకేట్ ఫోరం సీనియర్ న్యాయవాది పార్శిక సోమరాజు దొర, గొంది లీల ప్రసాద్ దొర, ఎక్స్ ఎంపీపీ గొంది ముయ్యన్న, బిరబోయిన శేఖర్, మడకం శేఖర్, పోడియం జగదీష్, కనితి శ్రీను, కనితి జితేంద్ర, మడప భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సింగసముద్రంలో త్రాగునీటి కష్టాలు తీర్చాలి

- **బిఎస్పి చర్ల మండల అధ్యక్షుడు కొండ కౌశిక్**



**చర్ల, సెప్టెంబర్ 16:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం సింగసముద్రం గ్రామాన్ని బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు . బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల నుండీ మిషన్ భగీరథ త్రాగునీరు సదుపాయం లేక సింగసముద్రం గ్రామంలోని దాదాపు 100 కుటుంబాల నానా ఇబ్బందులు పడుతున్నారని ఇందుకు కారణం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మే అని అన్నారు. అనేకసార్లు సంబంధిత కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ ఫలితం శూన్యమని ఎనిమిది సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న ప్రజలకు కనీస త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం ఏమిటని అన్నారు . రెండు ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటికి అందులో ఒక ట్యాంకు త్రాగునీరు వినియోగించకపోవడం ప్రజా సంపదను లూటీ చేయడమే అవుతుందని అన్నారు. బాధిత ప్రజానీకం ప్రశ్నించిన ప్రతి సారి ఏదో ఒక సాకుతో వంకలు చెప్పడం అధికారులకు సరైనది కాదని ఆయన మండిపడ్డారు. తక్షణమే ప్రజల పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని నిరుపయోగంగా వున్నా ట్యాంకు కు ఆమడ దూరంలో ఉన్న మిషన్ భగీరథ మంచి నీటి పైపు కలెక్షన్ ఊరిలోకి వచ్చేలా చేసి ఆ ట్యాంకుకు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల భారత రాజ్యాంగానికి లోబడి బాధిత ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి భాష, బాధిత ప్రజానీకం పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సాయుధ పోరాటం

- **అధికారికంగా విలీన దినోత్సవం నిర్వహించాలి సిపిఐ**



**భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ప్రజా ఉద్యమాలకు శాశ్వత స్ఫూర్తి అని, ఆ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని బలమైన ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు, రాష్ట్ర సమితి సభ్యుడు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక డివిజన్ పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జమీందారీ దోపిడీకి వ్యతిరేకంగా పేద రైతులు, కూలీలు ప్రాణత్యాగంతో పోరాడిన మహత్తర చరిత్రే తెలంగాణ సాయుధ పోరాటమని గుర్తు చేశారు. ఈ పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ వంటి మతతత్వ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదని, అయినప్పటికీ మోడీ సర్కారు పోరాట చరిత్రను వక్రీకరించి హైజాక్ చేసే ప్రయత్నం చేస్తోందని వారు తీవ్ర విమర్శలు గుప్పించారు. సుమారు 4,500 మంది ప్రాణత్యాగం చేసి, పదివేల ఎకరాల భూములు పేదలకు పంచిన పోరాటాన్ని ప్రపంచ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిందని గుర్తు చేశారు. అయినప్పటికీ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించకపోతున్నదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభమెట్టు శ్రీనివాస్, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, గుంజా రామారావు, సీతారామరాజు, చాడ శోభన్, కొక్కిరేణి అశోక్, నరపొంగు యేసు, ఉమాదేవి కుమారి, నరేష్ నాయుడు, సూరిబాబు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసేందుకు మంచి మనసు ఉంటే చాలు

- పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** సేవ చేయడానికి ధనం, అధికారం అవసరం లేదని, సేవ చేయాలానే మంచి మనసు ఉంటే చాలు అని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో కొమ్మగిరి యశోద పుట్టిన రోజు సందర్భంగా పేదలు, వికలాంగులు, వృద్ధులకు బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక సేవాసమితి కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో ఇంకా పేదరికంలో జీవించే అనేక మంది ఉన్నారని, అటువంటి కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. వికలాంగురాలైన యశోద కష్టాలను దృష్టిలో ఉంచుకుని సమాజంలో మరెవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ సేవాసమితి స్థాపించబడిందని గుర్తుచేశారు. యశోద పేరు మీద నడుస్తున్న ఈ సమితి పేదల కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రతినెలా శ్రమతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు భూక్య కిషన్, మారం ఈశ్వర్ రెడ్డి, రాయల రాము, గుమ్మల వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, ఆళ్ల సత్యనారాయణ, కొప్పుల నాగమణి, జ్యోతి, రాణి, జాను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఈఎంఆర్ఎస్ విద్యార్థుల సత్తా



**టేకులపల్లి, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:** రాష్ట్రస్థాయి 5వ ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలు మహబూబాద్ జిల్లా కొత్తగూడెంలో జరిగిన క్రీడా పోటీల్లో టేకులపల్లి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు సత్తా చాటినట్టు ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. వాలీబాల్, ఖో ఖో పోటీల్లో ప్రథమ బహుమతి పొందడంతో పాటు, ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఒడిశా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. విజేతలను పిఈటీ మహేష్, ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.

- జీవో నెంబర్ 64 అమలు నిలిపివేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గూగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్



**టేకులపల్లి, సెప్టెంబర్16,ప్రజాజ్యోతి:** గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గూగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గంగరం గ్రామంలోని ఆశ్రమ పాఠశాల డైలీ వేజ్ వర్కర్లు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 64 రద్దు చేసేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు తెలియజేశారు. హాస్టల్ వర్కర్లను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉంచడం ఎంతవరకు సబమని వారు ప్రశ్నించారు. ఇదివరకే ఇస్తున్న వేతనాల్లో కోత విధించడం ఎంతవరకు సమంజసమని వారన్నారు. జీవో నెంబర్ 64 ను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఇచ్చినటువంటి వేతనాలు తక్షణమే చెల్లించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# గిరిజన విద్యార్థుల అభ్యాసానికి తోడ్పడే టిఎల్ఎం మేళా







**భద్రాచలం ,సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి :** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతు లకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉపయోగపడటానికి టిఎల్ఎం మేళా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం, దమ్మపేట, ఇల్లందు డివిజన్ పరిధిలో నిర్వహించిన టిఎల్ఎం మేళాలలో ఎంపికైన పేసెంటర్ స్కూల్స్, ఏపీఎస్, జిపిఎస్ 54 పాఠశాలలో పనిచేస్తున్న 110 మంది ఉపాధ్యాయులు రూపొందించిన 1432 సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అన్నారు. విద్యార్థులు తెలుగు, గణితం, ఇంగ్లీష్ వంటి విషయాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఈ పద్ధతులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి మేళాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా విద్యార్థులకు నూతన అంశాలు తెలిసేలా చేయడంలో కూడా ఇవి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకురావాలంటే అధునాతన అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత సంవత్సరం 228 పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించడానికి రూపొందించిన ఉద్దీపకం వర్క్ ద్వారా 92 శాతం విద్యార్థులు సులభంగా ఆకృతులు, చిత్రాలు, పదాలు నేర్చుకున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రాథమిక స్థాయిలో కూడా 25 వేల ఉద్దీపకం వర్క్ బుక్-2 పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. వాటిలోని తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులకు ముందు గా సృజనాత్మక చిత్రాల ద్వారా అవగాహన కల్పించేందుకు ఈ మేళాను నిర్వహించామని చెప్పారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమంగా టిఎల్ఎం మేళాలో ఎంపికైన ఉపాధ్యాయులకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అందులో మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి రూ.2000లతో పాటు మెమెంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయ లక్ష్మి , ఏసీఎంవో రమేష్, రాములు, ఏటిడిఓలు అశోక్ కుమార్, చంద్ర మోహన్, రాధమ్మ, ఏవో నారాయణ రెడ్డి, కృష్ణార్జున, రిటైర్డ్ ఏసీఎంవో రమణయ్య, పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఫజల్ బక్షి నీ పరామర్శించిన కలం ప్రెస్ క్లబ్ సభ్యులు

- - ఆర్యగ పరిస్థితిని అడిగి తెలుసుకున్న కలం సభ్యులు



**చంద్రుగొండ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి నీ చంద్రుగొండ మండలం కలం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఫజల్ బక్షి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి చంద్రుగొండ కు వస్తున్న క్రమంలో ఖమ్మం జిల్లా తల్లాడ వద్దకు రాగానే కారు ముందు టైర్ పగిలి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టి పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకుపోయింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఫజల్ బక్షి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న కలం ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం చంద్రుగొండ లోని ఫజల్ బక్షి ఇంటికి వెళ్లి పరామర్శించి. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ బలరాం నాయక్, షేక్ జాఫర్, ఎస్ వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు మహ్మద్ పాషా, రాందాస్, కొదుమూరి సత్యనారాయణ, రాచకొండ నాగేశ్వరరావు, బరగడి వీరభద్రం, శ్రీరాం రమేష్, రామడుగు వెంకటాచారి, తేజవత్ వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ శిక్షణతో స్వయం ఉపాధి వైపు గిరిజన యువత అడుగులు:పీఓ రాహుల్



**భద్రాచలం, సెప్టెంబర్ 16,ప్రజాజ్యోతి :** నిరుద్యోగ గిరిజన యువతకు జీవనోపాధి పెంపొందించే దిశగా 30 రోజులపాటు ఫోటోగ్రఫీ, చిత్రీకరణ శిక్షణను ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని యువత శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ పొందుతున్న గిరిజన యువకులతో మాట్లాడి ఫోటోగ్రఫీ, చిత్రీకరణ శిక్షణా విధానాలు, కేంద్రంలోని సౌకర్యాలను సమీక్షించారు. ఈ సందర్భంగా బి. రాహుల్ మాట్లాడుతూ "గిరిజన యువత ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో చురుకుగా రాణించాలి. శిక్షణను సద్వినియోగం చేసుకొని జీవనోపాధిని అభివృద్ధి పరచుకోవాలి. స్వయం ఉపాధి పట్ల ఆసక్తి ఉన్న గిరిజన యువతకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది" అని అన్నారు. ఫోటోగ్రఫీ శిక్షణను వృథా చేయకుండా పదిమందికి తెలియజేసి మరికొందరినీ శిక్షణ పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డెవిడ్ రాజ్, జిల్లా అభివృద్ధి అధికారి హరికృష్ణ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సమన్వయకర్త వహీద్ పాషా, నైపుణ్య ఉపాధ్యాయులు కిషోర్ సింగ్ పాల్గొన్నారు

# విలీనోత్సవమే వీరులకు ఘనమైన నివాళి

**ఇల్లందు, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి:** సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవంగా జరపాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలోని విఠల్ రావు విగ్రహం వద్ద ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విలీన దినం కాకుండా ఇంకా ఏ పేరు పెట్టిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించటమే అవుతుందని, రాచరికం రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతం, కులం రంగు పువ్వో వద్దన్నారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగు బాటు ధిక్కార స్వరం. ''బాంచన్ దొర కాల్మొక్త'' అన్న వెట్టి మనిషి



''దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో'' అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమన్నారు. హైదరాబాద్ సంస్థాన రాజు జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతం దొరలు నిజాం నవాబుకు గులాములుగా దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు హిందువులు ముస్లిములు ఉని గుర్తు చేశారు. నిజాం రాజు అరాచకాలకు నిరుపేదలైన మధ్యతరగతి ముస్లింలు, హిందువులు లక్షలాది మంది పట్టణాలలో కూలి నాలి చేసుకుంటూ ఉండేవారన్నారు. ఇటువంటి మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్ర లేని ఆర్ఎస్ఎస్ గానీ, ఈనాటి బిజెపి గానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో ఆర్ఎస్ఎస్, దాని ప్రతినిధి అయిన బిజెపిలు నేడు మతాలు, కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక్కటై తమ భూమిని తాము కాపాడుకోవడానికి వెట్టి వెట్టి చాకిరి నుండి విముక్తి కావడానికి చేసిన మహత్తర పోరాటానికి మతం రంగు పులమడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రజాకార్ల దాడుల్లో హిందూ పురుషులను ముస్లిం మహిళలు, అలాగే ముస్లిం పురుషులను హిందూ మహిళలు తమ కొంగుచాటున దాచిపెట్టి కన్నతల్లులు బిడ్డలను కాపాడుకున్నట్లుగా కాపాడే ఘటనలు ఈ సాయుధ పోరాటంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ఇల్లందు పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజా రాం, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుగులోతు కృష్ణ, నాయకులు ఉడుత అయిలయ్య, వడ్ల శ్రీనివాస్, బొ ల్లి కొమరయ్య, తాండ్ర లక్ష్మీనారాయ ణ, ఆలయం రాఘవేంద్రరావు, బాసపాక రవి, ఉబనేశ్వర్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాక్షిగా.. దళితునికి అవమానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** పినపాక నియోజకవర్గంలో ఓ దళిత యువకుడు ఎదుర్కొన్న అవమానం నేటి సమాజంలో ఇంకా కులహంకారపు గీతలు ఎంత బలంగా మిగిలి ఉన్నాయో బహిర్గతం చేసింది. ఓ ప్రజా ప్రతినిది, పలువురు పార్టీ నేతలు, ప్రశ్నించే మీడియా సభ్యుల సాక్షిగా జరిగిన ఈ అవమానం.. రాజ్యాంగ హక్కుల ఆశయాలను సమాధి చేస్తోంది. వివరాల్లోకి.. గత శనివారం చేగర్సల పరిసర ప్రాంతా గ్రామాలలో చేరికల కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అతని బృందం వచ్చారు. ఆ కార్యక్రమం ముగిసిన అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ లోని "అగ్ర కులవర్ణం అనే అంగవైకల్యంతో" ఉన్న ఓ వ్యక్తి హోటల్ లో భోజనం చేశారు. అక్కడ ఆయనతో పాటు పార్టీ నేతలు, మీడియా ప్రతినిధులు కూడా ఉన్నారు. భోజనం అనంతరం ఒక దళిత యువకుడు నీళ్లు తాగేందుకు అందరితో పాటు వాటర్ బాటిల్ తీసుకోవడంతో కులం అనే దీర్ఘకాలవ్యాధితో బాధపడుతున్న హోటల్ యజమాని అతనిని అవమానించే రీతిలో "ఇక్కడి బాటిల్ నీళ్లు తాగొద్దు, పక్కనే డబ్బాలో ఉన్నాయి తాగు" అని కులహింసక వ్యాఖ్య చేశాడు. ఈ దుర్ఘటన జరిగినప్పుడు ఎమ్మెల్యే సాక్షిగా.. మరో 60 మంది ఉన్నప్పటికీ ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం సమాజంలో గాఢమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ సంఘటన కళ్లదుటే జరిగిన ఎమ్మెల్యే నుండి మీడియా సభ్యులదాకా ఎవరూ స్పందించకపోవడం ఆ యువకుడి మనసుకు గాయపరిచింది. అప్పటికి ఆ భాదను దిగమింగి ఒక్కడే ప్రశ్నించిన.. తిరిగి కుల ఆహంకర జవాబే ఎదురవడంతో మనసు చిన్నబుచ్చుకొని వేనుదిరిగాడు. అసలు ప్రజల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రతినిధులే మౌనం వహిస్తే, అణగారిన వర్గాల న్యాయం ఎవరు సాధిస్తారు అనే ఆలోచన ఈ విషయం విన్న ప్రతి ఒక్కరిని కుదిపేస్తుంది. ఈ సంఘటనతో మన రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కులు పుస్తకాల పుటలకే పరిమితమైపోతున్నాయా..? న్యాయం కోసం నిలబడాల్సిన నేతలు కనీసం ధైర్యవంతమైన మాట చెప్పదానికి కూడా వెనకడుగు వేస్తున్నారా..? అనే ప్రశ్నలు ప్రతి హృదయాన్ని తరిమి చూస్తున్నాయి. ఈ అవమానం కేవలం ఒకరికి కాదు, మొత్తం అణగారిన వర్గాల మనోభావాలకు. ఇలాంటి సందర్భాల్లో నిశ్శబ్దం కాకుండా గట్టి ప్రతిస్పందన అవసరమని పౌర సమాజం అంటోంది. ఆ అవమానానికి గుర్రైన యువకుడు ఎవరో కాదు, ప్రస్తుతం మాస్ కమ్యూనికేషన్ లో యూనివర్సిటీ స్థాయిలో చదువుకుంటూ జర్నలిజం రంగంలో తన ప్రయాణం ప్రారంభించినవాడు. సమాజంలోని అన్యాయాలను వెలుగులోకి తెచ్చే కలంతో ముందుకు సాగాలనుకుంటున్న ఈ యువ జర్నలిస్ట్ పై జరిగిన అవమానం కేవలం వ్యక్తిగత దెబ్బ కాదు.. మన సమానత్వపు విలువలకు తగిలిన గాయమని అభివర్ణించాలి.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి :

### మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**టేకులపల్లి, సెప్టెంబర్16, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని కొత్త తండ, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీలలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మంగళవారం పర్యటించారు. గ్రామస్తులతో నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అభివృద్ధి అవసరాలను తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో చర్చిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసినది బీఆర్ఎస్ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అమలు చేయలేని హామీలతో ప్రజలను మోసం చేస్తోంది. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలేవీ అమలు చేయలేక, ప్రజల కష్టాలను పెంచుతూ కేవలం కేసీఆర్‌పై విమర్శలకే పరిమితమవుతోంది" అని విమ ర్శించారు. హ రిప్రియ నాయక్ ఇంకా పేర్కొంటూ, "బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు — రహదారులు, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాజెక్టులు — అన్నీ కాంగ్రెస్ నాయకులు తమ కృషిగా చూపించుకోవడం చాలా దురదృష్టకరం. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చేసే ఈ ప్రయత్నాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి గట్టి హెచ్చరికగా నిలవాలి" అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలు తమ అభివృద్ధి పట్ల నిబద్ధతను చూపించగలరని, అలాగే కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలకు తగిన సమాధానం ఇస్తారని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను వినడం, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## నూతన ప్రజాస్వామిక విలువల కోసం పి.డి.ఎస్.యూ పిలుపు




**కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వ మహాసభ సందర్భంగా మంగళవారం విద్యార్థులు రైల్వే స్టేషన్ నుంచి ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు మాట్లాడుతూ, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. "ఉచితంగా అందరికీ సమాన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చాయని, పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని అన్నారు. బూర్జువా పాలకవర్గాలు విద్యారంగాన్ని తమ ప్రయోజనాలకు అనుగుణంగా మలుస్తూ సమాజంలోని అసలు లక్ష్యాన్ని వక్రీకరిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై, శాస్త్రీయ విద్యా సాధనకై ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ, సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరబోయిన రామ్మూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు వీరమల్ల ఉమ, మల్లూరి సుగుణ, పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే. గణేష్ తదితరులు ప్రసంగించారు. ప్రదర్శనలో పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు డి. అరుణ్, పల్లవి, సందీప్, సంతోష్, రాజేష్, జీవన్, మౌనిక, భరత్, సాయి పాల్గొన్నారు.

## 19న చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్ : టీఎస్ యూటీఎఫ్



**టేకులపల్లి, సెప్టెంబర్16, ప్రజాజ్యోతి:** గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడంతో పాటు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 19న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్న ట్లు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బి.కిషోర్ సింగ్, మండల అధ్యక్షులు బి. మాన్సింగ్, కార్యదర్శి డి.హరి కుమార్ లు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన యూటీఫ్ సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, అనేక ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని గ త మూడు నెల లుగా కమిషనర్, సెక్రటరీ, మంత్రులకు విన్న వించిన ప్ప టికీ స్పందన లేకపోవ డంతో అనివార్యంగా పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. ఇందుకు కమిషనర్ కార్యాలయమే కారణమని ఆరోపించారు. అప్పటికీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని, అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి , మండల ఉపాధ్యక్షురాలు భానుప్రియ, మండల కార్యదర్శులు బి.రవి, కిషోర్, ఉపాధ్యాయులు పొట్టెమ్మ, ఉమా, జ్యోతి, గిరి, బాలాజీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా క్షవర వృత్తిదారుల దినోత్సవం వేడుకలు

- - మండల కేంద్రంలో క్షవర వృత్తిదారుల సంఘం అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**చంద్రుగొండ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** ప్రపంచ క్షవరవృత్తిదారుల దినోత్సవం సందర్భంగా చంద్రుగొండ మండల కేంద్రంలో క్షవర వృత్తిదారుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో క్షవర వృత్తిదారుల జెండాను మండల సంఘ అధ్యక్షుడు కడియాల హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మా పూర్వీకులు వైద్య వృత్తి చేసుకుంటూ కాలక్రమేనా క్షవరశాలకే పరిమితమయ్యామని ఇప్పుడు ఆధునిక సెలూన్లు ఏర్పాటయినందున మాకు గుర్తింపు లభించిందని ప్రభుత్వం మా సంగీయులకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించి ఆదుకోవాలని అన్నారు. మేము ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామని. కానీ మేము క్షవరం చేస్తున్న తరుణంలో అనారోగ్యం పాలై ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రభుత్వం తరపున కులవృత్తి మీద ఆధారపడే వారికి పెన్షన్ అందించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమనపల్లి నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వేములపల్లి పానకాలు, కోశాధికారి కడియాల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కడియాల పుల్లయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, జనార్ధన్, రాధాకృష్ణ, కోటేశ్వరావు, వెంకన్న, మధు, నరేందర్, సందీప్, రామారావు, పవన్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.